06ATP27_06ATP27.qxd 05-10-2024 PM 10:33 Page 1



## పరిపాలన భవనాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

గుంతకల్లు, అక్టోబర్ 5 ప్రభాతవార్త


పరిపాలన భవనంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు

పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవనం, యోగా మందిరాన్ని మాజీ ఎమ్మెల్యే కె.మధుసూదన్‌గుప్తా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలందరిని ఆయన చేతుల మీదుగా ఆర్యవైశ్య సంఘం పెద్దలు సన్మానం చేయించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపా జగదీష్, ఆర్యవైశ్య సంఘం పెద్దలు కృపాకర్, వెంకటేష్, నరసింహులు, టెర్నికల్ రమేష్, సత్యరంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాచేస్తే కఠినచర్యలు

బత్తలపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త


పోలీసులు స్వాదీనం చేసుకున్న టిప్పర్, ట్రాక్టర్‌లు

మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం రామాపురం వద్ద నున్న చిత్రావతి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3ట్రాక్టర్లు, ఒక టిప్పర్‌ను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం ఆంక్షలు వున్న నేపధ్యంలో ఎవ్వరూ పర్మిట్లు లేకుండా ఇసుకను తరలించవద్దని ఎస్ఐ తెలిపారు.

## జనసేన నాయకుని చీనిచెట్లు నరికివేత

బత్తలపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త


నరికివేసిన చీనిచెట్లు

మండలంలోని తంభాపురం గ్రామంలో జనసేన నాయకునికి చెందిన 33 చీనిచెట్లను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన కర్రు రమణారెడ్డి తనకున్న


నరికిన చీనిచెట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ

2 ఎకరాల పొలంలో 3 సంవత్సరాల క్రితం 370 చీనిచెట్లను నాటాడు. శనివారం మరో పొలంలోకి వెళ్లి పనులు ముగించుకున్న తరువాత చీనిచెట్లు నాటిన పొలం వద్దకు వెళ్లి వద్దామని మధ్యాహ్నం వెళ్లినట్లు రైతు తెలిపాడు. పొలంలోచీనిచెట్లు నరికి వుండడం గమనించి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం చేరవేశాడు. సమాచారమందుకున్న ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో సంఘటన జరిగిన పొలంలోకి వెళ్లి చీనిచెట్లు నరికివుండడం గమనించి, వివరాలు సేకరించారు.తమకు ఎవరితోనూ గొడవలు లేవని, తాము వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని బాధిత రైతు తెలిపాడు. బాధిత రైతు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపిడిఓ కార్యాలయం టైపిస్ట్, సీనియర్ అసిస్టెంట్‌గా పదవీ బాధ్యతల స్వీకరణ

కనగానపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా టి.రంగమన్నార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన ధర్మవరం పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న జె.సుబ్రహ్మణ్యం ధర్మవరం ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. ఎంపిడిఓ కార్యాలయ టైపిస్టుగా మాలతి చందూర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయ టైపిస్ట్‌గా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న టైపిస్ట్ కెబి.నరేష్ రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయ టైపిస్ట్‌గా బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్ టి.రంగమన్నార్ మాట్లాడుతూ.. కార్యాలయ బాధ్యతలతోపాటు ప్రజల సమస్యలు తీర్చే విధంగా తన వంతు బాధ్యతగా పని చేస్తానని ఆయన తెలిపారు.


టి.రంగ మన్నార్ సీనియర్ అసిస్టెంట్

**పంచాయితీ కార్యదర్శిలుగా జయచంద్ర అరుణ్‌పాండు పదవీ బాధ్యతలు** : కనగానపల్లి నూతన పంచాయితీ కార్యదర్శిగా జయచంద్ర స్థానిక పంచాయితీ కార్యాలయంలో శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన ముదిగుబ్బ మండలంలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. అలాగే మామిళ్లపల్లి నూతన పంచాయితీ కార్యదర్శిగా అరుణ్‌పాండు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన చెన్నేకొత్తపల్లి మండలంలో పంచాయితీ కార్యదర్శి పని చేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది - తహశీల్దార్ రమాదేవి

గుంతకల్లు, అక్టోబర్ 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న తహశీల్దార్ రమాదేవి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని తహశీల్దార్ రమాదేవి అన్నారు. స్థానిక శ్రీశంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తహశీల్దార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓటర్ల నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ఓటు హక్కు కలిగి వుండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. అలాగే వయసు నిండకుండానే ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అందుబాటులో వుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయం ఎన్నికల సిబ్బంది హేమ్లానాయక్, నరేష్, బిఎల్ఓలు, అధ్యాపకులు బసెట్టి కృష్ణయ్య, వెంకటసుబ్బమ్మ, సువర్ణదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ ఎఫ్‌డిసి ప్రోగ్రాం ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త


ఫ్యామిలీ డాక్టర్ ఎఫ్‌డిసి ప్రోగ్రాంను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ

మండల పరిధిలోని కనుముక్కల సచివాలయం-2 పరిధిలోగల ఓబులపల్లి గ్రామంలో శనివారం డిడిఓ డాక్టర్ షరిత ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ (ఎఫ్‌డిసి) ప్రోగ్రాంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ సాల్వియా సలో మాన్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిసరాలు పరిశుభ్రతపైన స్థానికులతో ఆరా తీశారు. క్యాంపులో ప్రజలకు ఏ మేరకు వైద్య సేవలు అందుతున్నాయని ఎఫ్డిసి వైద్య సేవల కోసం వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ సాల్వియా సలోమోన్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. మురుగు నీటి క ఆలువలను శుభ్రపరచుకొని వర్షపు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. వీధులలో నివాస గృహాల పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన నీటిని వాడకూడదన్నారు. మురుగునీటి కాలువలు అపరిశుభ్రతగా ఉన్న ప్రాంతాలలో తరచూ బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయించుకోవాలన్నారు. నివాస గృహాలకు దూరంగా పేడ దిబ్బలను వేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలని రాత్రిపూట విధిగా ఇళ్లల్లో వేపాకుపొగ పెట్టుకోవాలని తద్వారా దోమల నివారణ అవుతాయని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నీటిని వేడి చేసుకుని తాగాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ఆరోగ్య వైద్యశాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య కార్యకర్తల సూచనల మేరకు సంబంధిత వైద్యులు దగ్గర వైద్య సేవలు పొందాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 104 సేవలలో భాగంగా సిబ్బందితో రక్త పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ఆరోగ్య కార్యకర్తలు సూచనల మేరకు వైద్య సేవలను పొందాలన్నారు. బిపి షుగర్ గళ్ల వంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ బట్టి వైద్యుల సూచనల మేరకు కోర్సు మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటనారాయణ, సిహెచ్‌ఓ సౌందర్యం పిహెచ్ఎ శ్రీనివాసులు, ఏఎన్ఎం సుభాషిని, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## అభయ హస్తాన్ని అందించిన నాటి స్నేహ బంధం

- 38 ఏళ్ల 1986-87 బ్యాచ్ ఎందరికో ఆదర్శం

గోరంట్ల, అక్టోబర్ 5 ప్రభాతవార్త


ఆర్థిక సాయం అందచేస్తున్న నాటి మిత్ర బృందం

పరిమళించిన స్నేహ బంధం గోరంట్ల పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 38 ఏళ్ల క్రితం 10వ తరగతి చదివిన 1986-87 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల బృందం 2012వ సంవత్సరంలో కొంత మంది మిత్రుల సహకారంతో మొదటి సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ రోజే అనారోగ్యంగా వున్న ఇద్దరు మిత్రులకు కొంత వరకు సహాయం చేయడం జరిగింది. ఆ రోజు శ్రీకారం చుట్టిన మిత్రబృందం తరువాత సుధారాణి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి మిత్రుల క్షేమ సమాచారాలు ఇబ్బందులు తెలుసుకోవడానికి ఒక వేదికగా ఏర్పాటు కావడం జరిగింది. దీంతో గోరంట్లకు చెందిన మిత్రుడు అబ్దుల్లా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన కుటుంబానికి 1.35 లక్షల రూపాయలను శనివారం అందచేశారు. ఇర్షాద్ కుటుంబానికి 51 వేలు, 2021 ఆగస్టులో కరోనాతో మృతి చెందిన మిత్రుడు కృష్ణనాయక్ కుటుంబానికి 1.60 లక్షలు, 2021 సెప్టెంబర్‌లో మిత్రుడు రత్నాకరం రమేష్ కుమార్తె వివాహానికి 2.28 లక్షలు, 2021లో కరోనాతో మృతి చెందిన మిత్రుడు మహమ్మద్‌రఫీ కుటుంబానికి పిల్లల చదువు కోసం 2 లక్షలు, 2022లో అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడు శ్రీనివాసులు కుటుంబానికి 1.60 లక్షల రూపాయలను అందచేశారు. పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుని దాదాపు 3 లక్షలతో మంటపం నిర్మాణం చేసి అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేశారు. విదేశాల్లో వున్న మిత్రులు రణదీర్, జగదీష్, రఫి, శ్రీనివాసులుతో పాటు వ్యాపారవేత్తలు రంగారావు, శ్రీనాథ్, డాక్టర్ సంజయ్, డాక్టర్ సోమనాథ్, రమేష్, చంద్రశేఖర్, కస్టమ్స్ ఆఫీసర్ సుబ్రమణ్యం, మోపూరి నాగిరెడ్డి, సుధారాణి, నిర్మల, విజయలక్ష్మి, పద్మావతి, రాజేశ్వరి, స్థానిక మిత్రులు ప్రభాకర్‌రెడ్డి, మురళి, వెంకటేష్, విజయశేఖర్, సమీవుల్లా, అజంతుల్లా, షబ్బీర్, శివప్ప, ప్రధానోపాధ్యాయులు నౌషాద్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, మంజునాథ్, తిరుపాల్‌నాయక్, తదితర మిత్రుల ఐకమత్యంగా అందిస్తున్న సహాయ సహకారాలే ఈ దాతృత్వానికి కారణమని చెప్పవచ్చు.

## పట్టాలు లేకుండా గుడిసెలు వేశారు..అది ప్రభుత్వ భూమి

- ఆందోళన చేసిన వారికి క్లారిటీ ఇచ్చిన తహశీల్దార్

- సిఐ శేఖర్ రాకతో సద్దుమణిగిన వివాదం

గోరంట్ల, అక్టోబర్ 5 ప్రభాతవార్త


ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న తహశీల్దార్

మండలంలంలోని పాలసముద్రం వద్ద గల ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అనధికారికంగా పట్టాలు లేకుండా గుడిసెలు వేసుకున్నారని ఆ భూమి ప్రభుత్వానికి సంబంధించినదని తహశీల్దార్ మారుతిప్రసాద్ స్పష్టం చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న వారికి మద్దతుగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఇంటి పట్టాలు వెంటనే మంజూరు చేయాలని భీష్మించి కూర్చోవడంతో తహశీల్దార్ స్థానిక పోలీసుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంతో స్పందించిన సిఐ శేఖర్ అక్కడికి చేరుకుని వారితో చర్యలు జరిపి ఆందోళన విరమింప చేశారు. ఈ సంఘటనపై తహశీల్దార్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 127-3లోని దాదాపు 20 మంది కొన్ని రోజులుగా ఎలాంటి పట్టాలు లేకున్నప్పటికి అనధికారికంగా గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. స్థలాల కోసం ఆందోళన చేస్తున్న వారిలో అర్హులను గుర్తించి ఆ ప్రాంతంలో ఏదోఒకచోట నివాస స్థలాలు కేటాయిస్తామని ఆయన తెలిపారు.

## విద్యుత్ షాక్‌కు గురై వార్డు మెంబర్ మృతి

రామగిరి, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని ఏడు గుర్రాలపల్లి గ్రామానికి చెందిన హరిజన ఎనుముల హనుమంతు(48) విద్యుత్ షాక్‌కు గురై శనివారం మృతి చెందాడు. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. హనుమంతు గొర్రెల కోసం ఆకుకోస్తుండగా పై ఉన్న విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై కిందకుపడ్డాడు. వెంటనే అతన్ని అనంతపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందినట్టు వారు తెలిపారు. ఇతను పేరూరు పంచాయితీ వార్డు మెంబర్, ఈయన భార్య అంజినమ్మ, కుమారుడు జయచంద్రలు ఉన్నారు. ఎస్ఐ సుధాకర్ యాదవ్ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.


హరిజన హనుమంతు (ఫైల్‌ఫోటో)

## వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

అగళి, అక్టోబర్ 5 ప్రభాతవార్త


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మధూడి గ్రామంలో ఆర్డిటి అధినేత విన్సెంట్ ఫెర్రర్ వారి ఆర్థిక సాయంతో గతంలో ఆర్డిటి తాగునీటి పథకాన్ని ప్రారంభించి ప్రజలకు మంచి నీరు అందించారు. గత ఆరు నెలలుగా చెడిపోవడంతో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి చొరవ తీసుకుని ఆ ప్లాంట్‌ను మరమ్మత్తు చేయించారు. తాగునీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే రాజుతోపాటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి శనివారం ప్రారంభించారు. ప్రజలకు మంచి ఆశయంతో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ మంచి నీటి పథకాన్ని ఇచి ్చందని, దానిని మరమ్మత్తు చేయించి పున:ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి ఎమ్మెల్యేతోపాటు ఇన్‌చార్జ్ గుండుమల పూలమాలలు వేశారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, తెలుగు యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, నాయకులు నారాయణప్ప, నరసింహమూర్తి, బూతరాజు, రాజన్న, బిజెపి నాయకురాలు విక్టోరియా, జయరామ్, రమేష్, గోవిందప్ప, షౌకతలి, రవికుమార్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మట్కా బీటర్లు అరెస్ట్

- రూ.40 వేలు స్వాధీనం

గుత్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త


మట్కా బీటర్లను అరెస్ట్ చేసిన దృశ్యం

గుత్తి పట్టణంలోని అమృత్ థియేటర్ వెనకాల దాడులు నిర్వహించి మట్కా రాస్తున్న ముగ్గురు బీటర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 40,200 రూపాయలతో పాటు మట్కా పట్టీలను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ దాడుల్లో బాలముని, తిరుమలేష్, శివకృష్ణప్రసాద్‌లను అరెస్ట్ చేశామన్నారు. నిందితులను కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు సురేష్, ఆశాబేగం, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా

గుత్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త


మొక్కలు నాటుతున్న దృశ్యం

పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ప్రాంగణాన్ని శుభ్రపరిచి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి హరి, సీనియర్ సివిల్ జడ్జి విశ్వనాథఆచారి, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, మున్సిపల్ సిబ్బంది. న్యాయ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త


శ్రీవారి పల్లకీ ఉత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ తదియ శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల ్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్రం గుండా గలగలపారే నీటి జలపాతాలను తిలకించారు. కాగా ఉదయం శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఈఓ సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధాన్యం దుకాణాలను ప్రారంభించిన జనసేన రాష్ట్ర నాయకులు చిలకం..

ధర్మవరం రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త


చౌకధాన్యం దుకాణాన్ని, ఆర్‌సిజిమ్ మాల్‌ను ప్రారంభిస్తున్న చిలకం మధుసూధన్‌రెడ్డి

ధర్మవరం పట్టణంలోని 9వ వార్డు నాగుల బావి వీధిలోని లల్లిభగవాన్, 29వ వార్డు డిఎల్ఆర్ కాలనీలోని సరితాళ దస్తగిరి, 32వ వార్డు గిర్రాజ కాలనీలోని సాయినాథరెడ్డిల నూతన ప్రభుత్వ చౌక దుకాణాలు (ఎఫ్‌పి)లను ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి ప్రారంభించారు. వార్డులోని మహిళలు ఆయనకు ఘనస్వాగతంపలికారు. చౌకధాన్య దుకాణాలకుఅవకాశం కల్పించి నడీలర్లు ఆయనకు కృతజ్ఞతలనుతెలియజేశారు. అనంతరంచిలకం మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు నిత్యవసరసరుకులు ఇవ్వడంలో ఎలాంటి అవకతవకలు ఉండరాదని, ప్రతి ఒక్కరూ మంచి గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఆ వార్డులోని కొంత మ ంది వృద్ధులు తమకు అన్ని అర్హతలు ఉన్నా కూడా పెన్షన్లు రాలేదని ఫిర్యాదు చేయడంతో స్పందించిన అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేలా తప్పక కృషి చేస్తానని తెలిపారు.

**ఆర్‌సిజిమ్ మాల్ ప్రారంభించిన చికలం..**

పట్టణంలోని కెపిబి వీధి వరలక్ష్మి థియేటర్‌లోగల ఆర్‌సిజిమ్ మాల్ ప్రారంభోత్సవానికి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కష్టమర్లకు నాణ్యమైన ఆహారం అందిస్తే మాలుకు మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. వ్యాయామానికి అనుగుణంగా ఉన్న ఆర్‌సిజిమ్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిషోర్, శ్యామ్, సుధాకర్‌రెడ్డి తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే న్యాయం పొందగలరు

- మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి


మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గా కళ్యాణి

ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త

చట్టాలపై అవగాహన కలిగి ఉంటనే న్యాయం పొందడానికి వీలుంటుందని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గా కళ్యాణి అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం జాతీయ మహిళా కమీషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ 'మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు'ను నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గా కళ్యాణి మాట్లాడుతూ ముఖ్యంగా ఫోక్సో చట్టంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. తమ పిల్లలపై అఘాయిత్యాలు జరుగకుండా నివారించాలన్నారు. వయసుతో పని లేకుండా పసి పిల్లలపై కూడా కొందరు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని పిల్లలపై నిత్యం పర్యవేక్షణ అవసరమన్నారు. 60 సంవత్సరాల వయసు దాటిన వయోవృద్ధులు కూడా పిల్లలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని హాస్టళ్లలో ఉండే పిల్లల విషయాలపై అవగాహన అవసరమన్నారు. కనీసం వారానికి ఒకసారి హాస్టళ్లకు వెళ్లి పిల్లలతో మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆడపిల్లలకు ఒంటరిగా వదిలిపెట్టవద్దన్నారు. కన ్న తండ్రి, పినతండ్రి, సోదరుడు, తాత ఇలా ఎవరివద్ద ఒంటరిగా ఆడపిల్లలను వదలి వెళ్లవద్దన్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వొద్దని వాటి వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలై అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడంతోపాటు వాటితో అఘాయిత్యాలకు పూనుకొంటున్నారని అన్నారు. తల్లిదండ్రుల ఆస్తిలో కొడుకు, కుమార్తెలకు ఎలా సమానమైన హక్కు ఉంటుందో అదేవిధంగా తల్లిదండ్రులను సంరక్షించాల్సిన సమాన బాధ్యత కూడా ఉంటుందన్నారు. ఏదైనా సమస్యలు వచ్చినపుడు క్షణికావేషాలకు లోను కాకుండా చట్టాలను వినియోగించుకొని వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డా॥బి.ఎన్.శ్రీదేవి, న్యాయవాదులు నీలావతి, జహరాబీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజమ్మ, రబియా తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా ఈశ్వరమ్మ, దుర్గాభవాని, ఉరగాద్రి చౌడేశ్వరి

- ధనలక్ష్మిగా ఉద్భవలక్ష్మి, గాయత్రీదేవిగా భగళాముఖి

ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త


అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన ఈశ్వరమ్మ, అమ్మవార్లు

మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ తదియ శనివారం 3వ రోజు అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వగా అమ్మవార్ల దివ్యమంగళ రూపాలను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉరవకొండ పట్టణంలో వెలసిన ఈశ్వరమ్మ, ఉరగాద్రి చౌడేశ్వరి, దుర్గా భవానిఅమ్మవార్లు అన్నపూర్ణాదేవిగా దర్శనమివ్వగా మండలపరిధిలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోవెలసిన ఉద్భవలక్ష్మిఅమ్మవారు ధాన్యలక్ష్మిగా, వెలిగొండలో వెలసిన భగళాముఖి అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయ కమిటీలు తీర్థ ప్రసాదాలు అందించాయి.

## భవిషత్తు తరాలకు చెట్లను పెంచండి

- సర్పంచు కరుణాకర్‌గౌడ్

గుడిబండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త


మొక్కలను నాటుతున్న దృశ్యం

గ్రామంలో మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించి భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సర్పంచు కరుణాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫలారం క్రాస్ నుంచి కొంకల్లు క్రాస్ వరకు రోడ్డుకు ఇరువైపులా 400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా చెట్లను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోపంచాయితీ కార్యదర్శి ప్రకాష్, వార్డు మెంబర్ యశోధమ్మ, నాగరాజు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడిఓ పరిపాలన అధికారికి సన్మానం

గుడిబండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త


అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ రామారావు పరిపాలనాధికారి నారాయణప్ప, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణనాయక్, పంచాయితీ కార్యదర్శిలు గోవిందప్ప, రమేష్, అరుణలను ప్రజా ప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొంది బదిలీపై వెళ్తున్నారని వారి సేవలను కొనియాడారు. మీ సేవలు మండలానికి చాలా అవసరమని మళ్లీ అవకాశ: ఉంటే మరోసారి మండలంలో పని చేయడానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాధమ్మ, సిడిపిఓ శాంతలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ పంచాయితీ కార్యదర్శిలు ప్రకాష్, అమరేష్, ఖలందర్, అజయ్, వెన్నెల, హరీష్, ఎపిఓ భార్గవి, ఈసి లక్ష్మానాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు దాస్, కాచికుంట వెంకటేష్, తిరుమల గౌడ్, శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి దేవిగా దర్శనమచ్చిన వాసవి మాత

తాడిమర్రి, అక్టోబర్ 5 ప్రభాతవార్త

దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం కన్యక పరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో అలంకరించి మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణేశ్వరి దేవి విశిష్టత గురించి అర్చకులు శ్రీకంత శర్మ భక్తులకు వివరించారు. అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని ఇందుకు అన్నపూర్ణేశ్వరి దేవి కాశీ పట్టణంలో శివునికి అన్నపూర్ణగా సేవలు అందించిందని స్వామివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి ఆర్య వైశ్యులు, స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వార్డు సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేలా మార్చండి



కమీషనర్‌తో మాట్లాడుతున్న కౌన్సిలర్ మల్లికార్జున

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

పట్టణంలోని 30వార్డు సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులో వుండేలా మార్చాలని ఆ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున శనివారం మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణను కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లికార్జున మాట్లాడుతూ 30వవార్డు సచివాలయం ఒకటిన్నర కిలోమీటర్ దూరం వుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావునా ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని సచివాలయాన్ని అందుబాటులో వుండేలా చూడాలని ఆయన కమీషనర్‌ను కోరారు.

## శ్రీగాయత్రీదేవిగా దర్శనమిచ్చిన వద్దిరాల పెద్దమ్మతల్లి

**యాడికి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అమ్మవారి ఆలయాల్లో శనివారం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఉదయం యాగశాల ప్రవేశము, మహాగణపతిపూజ, గంగపూజ, నవగ్రహ జపములు హోమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణము, సహస్ర కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం ప్రదోషపూజ, అంకురార్పణ శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకిసేవ, వేద పారాయణము, స్వస్తి పఠనము, విశేష హారతులు, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు గజలక్ష్మీదేవిగా, పెద్దమ్మతల్లి ఆలయంతో పాటు రాయలచెరువులోని యల్లమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. రామరాజుపల్లిలో వెలసిన వద్దిరాల పెద్దమ్మతల్లి గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రమాదవశాత్తు కిందపడి బేల్దారి మృతి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



మృతి చెందిన షేక్ షెక్షావలి

తాడిపత్రిరూరల్ పోతులయ్యపాలెంలో నిర్మాణంలో వున్న ఓ భవనానికి లిఫ్ట్ ఏర్పాటుకు పనులు చేసే క్రమంలో షేక్ షెక్షావలి అనే బేల్దారి శనివారం ప్రమాదశాత్తు కిందపడి మృతి చెందాడు. రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన షేక్ షెక్షావలి బేల్దారిగా జీవనం సాగిస్తున్నాడు. విధుల్లో భాగంగా భవనానికి లిఫ్ట్ ఏర్పాటుకు పనులు చేసే క్రమంలో ప్రమాదశాత్తు కాలు జారి పై నుండి లిఫ్ట్ కోసం నిర్మిస్తున్న హోల్ ద్వారా జారుతూ కిందపడ్డాడు. కిందపడిన వెంటనే షెక్షావలిని తోటి బేల్దారులు అయిన ఖాదర్‌వలి, కుమార్, తదితరులు ఆటోలో షెక్షావలిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్న లక్ష్మినారాయణ

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 32వార్డు ఇన్‌చార్జ్ లక్ష్మినారాయణ ప్లాస్టిక్ నిషేధంపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగం చేయరాదని వాటి వల్ల కలిగే అనర్థాలను దుకాణదారులు, ప్రజలకు వివరించారు. తాడిపత్రి మున్సిపాలిటీని పారిశుద్ధ్య మున్సిపాలిటీగా మార్చేందుకు దేశంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో అక్టోబర్ 1 నుండి ప్లాస్టిక్ నిషేధం పకడ్బంధీగా చేయబోతున్నామన్నారు. తాడిపత్రి ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించి ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా పట్టణాన్ని నిలిపేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## తుమ్మలకొండస్వామిని దర్శించుకున్న భక్తులు



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని తుమ్మల కొండ శ్రీవెంకటశ్వరస్వామి శనివారం పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తిరుమల అమావాస్య ఒక్కపొద్దుల కార్యక్రమంలో భాగంగా మొదటి శనివారం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు చింతా శివారెడ్డి కుటుంబసభ్యులు భోజన వసతితో పాటు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతా శరత్‌కుమార్‌రెడ్డి, గోపిశెట్టి శ్రీనివాసులు, రామచంద్ర, సరళమ్మ, ఆదిమూర్తి, పూజారి రమణ, నరేష్ కుమార్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సురే శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వెలుగు ఏపియంగా రవీంద్ర

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



డిఆర్‌డిఏ వెలుగు మండల ఏపియంగా రాయల్ రవీంద్ర శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపియంగా పనిచేస్తున్న ఏపియం రమణప్పను జిల్లా కేంద్రంలోని డిఆర్‌డిఏ కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో నల్లచెరువులో ఏపియంగా పనిచేస్తున్న రవీంద్రను ఓడీచెరువుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రవీంద్రను వెలుగు సిబ్బంది, సీసీలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బాలికల పాఠశాల ఆవరణంలో శనివారం కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బందిచే ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులమీదుగా ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిభిరం ఏర్పాటుకు కృషిచేసిన కన్వీనర్ నగేష్‌కు ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిఎస్సీ ఉచిత శిక్షణ కార్యక్రమంలో, ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటుకు కృషి చేసిన నగేష్ సేవలు అభినందనీయమన్నారు. 22 సంవత్సరాలుగా పలు సేవా సమాజ కార్యక్రమాలు చేపడుతూ అందరినీ ఆకట్టుకుంటున్న నగేష్, భవిష్యత్తులో అన్ని విధాలా అండగా ఉంటామని, ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జునరెడ్డి

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



ఓడీచెరువు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బి మల్లికార్జునరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. మలికార్జునరెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల ముందు ఓడీచెరువులో పనిచేస్తూ కనగానిపల్లికి బదిలీ అయ్యారు. కాగా ఆగస్టు 9వ తేదీన అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి మల్లికార్జునరెడ్డిని ఓడీచెరువుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓడిసి పోలీస్ స్టేషన్ పనిచేసిన కొద్దిపాటి కాలంలోనే ప్రజల సమస్యల పరిష్కారంపై నిష్పక్షపాతంగా వ్యవహరించడంతో ఇక్కడి ప్రజల మన్ననలు పొందారు. ఓడిసి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రెండవ సారి బాధ్యతలు చేపట్టన ఘనత మల్లికార్జునరెడ్డికే దక్కింది. బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు ఏఎస్సై రమణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్లు వెంకటేశ్వర్లు, అల్లాబకష్, కానిస్టేబుల్లు లోకేష్, ఈశ్వర్, హెచ్‌జీ అంజనేయులు, గంగూలీ తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## శ్రీగాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాతగాయత్రిదేవి అమ్మవారు శనివారం శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీగాయత్రిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని ఓబులేసుకోనలో వెల సిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో



శనివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్స వాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాల సేవ, సహస్రనామార్చానసేవ, మహా నివేదన శాత్తుమొరై, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీవారి కళ్యాణోత్సవం, ప్రాకారోత్సవం, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.

## రీజనల్ లెవెల్ స్టూడెంట్ టెక్నికల్ సెమినార్

పోస్టర్లను తిలకిస్తున్న దృశ్యం



**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

స్థానిక యస్‌వి డిగ్రీ కళాశాలలో రీజనల్ లెవెల్ స్టూడెంట్ టెక్నికల్ సెమినార్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం ప్రతిరోజు అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థులు మెళుకువలు తెలుసుకోవాలని నిరంతరం విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి యస్‌కె.విశ్వ విద్యాలయం ఆచార్యులు డా.డి.మురళీధర రావు మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందు తున్నప్పటికీ అది మానవాళికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. అంతే కాకుండా జీవసాంకేతిక శాస్త్రం, మైక్రో బయాలజీ, రసాయన శాస్త్రం, ఆహార, సాంకేతిక శాస్త్రం భవిష్యత్తుకు మరింత ఉత్తేజకరమైన పరిణామాలు, ఆవిష్కరణలకు అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ క ళాశాల అధ్యాపకులు డా.బి.నరసింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని చెప్పారు. డా.ఎం.మహ్మద్ రఫి మాట్లాడుతూ.. విద్యార్థులకు జీవసాంకేతిక శాస్త్రం, మైక్రో బయాలజీ, రసాయన శాస్త్రం, ఆహార,సాంకేతిక శాస్త్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఆహారంలో సూక్ష్మ జీవుల యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపి, విద్యార్థులు అటువైపుగా పరిశోధనలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఏర్పాటు చేసిన పోస్టర్లను తిలకించారు. అనంతరం బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏఓ శ్రీనాథ్, కన్వీనర్ డా.యస్.రిజ్వానా బేగం, కో కన్వీనర్ ఎం.కళ్యాన్ చక్రవర్తి, పి.జ్యోతి, జి.సాయి ప్రీతి, ఎం.నాగప్రతిమ, టి.సుదర్శన్, జి.ఆనంద్‌బాబు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిఎం సహాయనిధికి రూ 50 వేలు

- చెక్కును పల్లెకు అందించిన యువనాయకుడు సిద్ధా చపలతి నాయుడు



మాజీ మంత్రి పల్లెకు చెక్కును అందచేస్తున్న చలపతి, సాకివేల శీనా

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

బుడమేర ప్రవాహంతో నిరాశ్రయులైన విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు మండలంలోని ఇనగళూరు గ్రామానికి చెందిన మానవతావాది, టిడిపి యువనాయకుడు సిద్ధా చలపతి నాయుడు రూ 50 వేల చెక్కును సిఎం సహాయనిధికి అందచేశారు. శనివారం అనంతపురంలోని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నివాసంలో చెక్కును సిఎం సహానిధికి పంపాలని పల్లెకు అందచేశారు. సిఎం చంద్రబాబుకు మద్దతుగా విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు యువ నాయకుడు చపలతి నాయుడు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో దాతలు ముందుకు రావాలని పల్లె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సాకివేల శ్రీనివాసులు ఉన్నారు.

## సహకార సంఘం బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి




మాట్లాడుతున్న సహకార సంఘం మేనేజర్ శ్రీలక్ష్మి

**నల్లచెరువు, అక్టోబర్ 05 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండలం సహకార సంఘం కార్యాలయం నందు శనివారం సీఈఓ మల్లికార్జున, శ్రీనివాసులు సహకార సంఘం సేవలకు ఖాతాదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తనకల్లు సహకార సంఘం కార్యాలయం బ్యాంకు మేనేజర్ శ్రీలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘం బ్యాంకు తరుపున డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ లోన్లపై తక్కువ వడ్డీ గ్రామ ప్రజలు తీసుకుని లోన్లపై ప్రాసెసింగ్ పీజు గానీ, ఎలాంటివి మా బ్యాంకు ద్వారా లేకుండా తక్కువ చార్జెస్ రుణాలు అమలు చేస్తామని, బంగారుపై నూతన గృహాలకు ఇతర సేవలు తక్కువ వడ్డీతో లోన్లు ఇవ్వడునని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శ్రీమధురమీనాక్షి అలంకారంలో వాసవిమాత

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాలలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీమధురమీనాక్షిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీమధురమీనాక్షిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, ఉపాధ్యక్షులు వంకదార చిన్నమద్దులేటి, కార్యదర్శి జయవరం అశ్వర్థరంగయ్య, సంయుక్త కార్యదర్శి భూమా సుబ్రమణ్యం, కోశాధికారి కుప్పం రత్నమయ్య, భక్తులు పాల్గొన్నారు.

## టెక్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్




ఉద్యోగాలకు ఎంపికైన వారితో కళాశాల యాజమాన్యం

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హైదరాబాద్‌కు చెందిన ఐకేర్ అకాడమీ కంపెనీ వారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఐకేర్ కంపెనీ సిఇఒ దుర్గానరేష్ అపాయింట్‌మెంట్ లెటర్లను అందచేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, కళాశాల సెక్రటరీ నటరాజేశ్వరరెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి సి.లక్ష్మీనాథ్‌రెడ్డి, కెఎండి జుబేర్‌లు అభినందనలు తెలిపారు.

## అన్నపూర్ణేశ్వరి అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు...





**నల్లచెరువు, అక్టోబర్ 05 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల కేంద్రంలోని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు సందర్భంగా శనివారం అన్నపూర్ణేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. అదేవిధంగా ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవి వెంకటరమణస్వామిగా అలంకారం నిర్వహించి భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వర శర్మగారిచే అష్టోత్తరము, లలితా సహస్రనామము, మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారుకి ఉభయ దారులు పడచూరి రామనాథం శెట్టి కుటుంబ సభ్యులు వారిచే నిర్వహించారు.

## శ్రీ పాలపాటి దీన్నే ఆంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు అందకుంటున్న శ్రీ పాలపాటి దిన్నె ఆంజినేయ స్వామి మూల విరాట్

**నల్లచెరువు, అక్టోబర్ 05 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల కేంద్రంలోని ప్రసిద్దిగాంచిన శ్రీ పాలపాటిని దీన్నే ఆంజినేయస్వామి దేవస్థానం నందు శనివారం సందర్భంగా సి.రవీంద్రరాజు, ఆలయ అర్చకులు ఆంజినేయ స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉదయ అనంతరం గంగాజలం, పాలాభిషేకం, గంధం, కుంకుమ, తమల పాకులుతో ఆకు పూజలు, సుగంధ ద్రవ్యాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రవీంద్ర రాజు మాట్లాడుతూ వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలకు తోపుడు బండ్లు నూతన ఆధునికరంతో స్టీల్, అమర్చబడ్డ, తోపుడు బండ్లను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీ ఆంజినేయస్వామి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమాలు సహకరించిన దాతలు నల్లచెరువు మండలం పెద్దలంపల్లి రిటైట్ సిరికల్చర్ గుత్తా ఆంజినేయయులు, వీరి సతీమణి జానకమ్మ కుటుంబ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నదానానికి సహకరించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు శ్రీ ఆంజినేయస్వామి సేవలో పాలుపంచుకోవాలని, ప్రతి ఒక్కరూ దాతలు ముందుకు వచ్చి అన్నదానానికి విరాళాలు సహకరించాలని వారి పేరిట వ్రాయబడునని తెలిపారు.

## దసరా కానుకగా 30 శాతం ఐఆర్ ప్రకటించి, 12వ పిఆర్‌సిని అమలు చేయాలి




మాట్లాడుతున్న ఎస్‌ఎఎ ఎపి నేతలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న వేళ వెంటనే ఐఆర్‌ను ప్రకటించాలని ఎస్‌ఎఎ ఎపి(స్కూల్ అసిస్టెంట్స్ అసోషియేషన్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 117 జిఓను వెంటనే రద్దు చేసి 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని, ఈ 117 జిఓ వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. ఈ విద్యా సంవత్సరంలోనే పూర్తిగా రద్దు చేస్తే వచ్చే విద్యా సంవత్సరంనకు అడ్మిషన్లు పెరుగుతాయి. డ్రాప్ అవుట్స్ కూడా తగ్గుతాయని ఎస్‌ఎఎ ఎపి తెలియజేస్తోందన్నారు. ఈ రోజు స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకరయ్య, రాష్ట్ర నాయకులు నాగన్న,జిల్లా గౌరవా ధ్యక్షులు నారాయణస్వామి, నాయకులు శ్రీరాములు, చలపతి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనలో అనంతపురం జిల్లా మాదిగల పాత్ర కీలకమైంది



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా జరుగుతున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో అనంతపురం జిల్లా మాదిగల పాత్ర కీలకమైందని మాదిగల ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు కొనియాడారు. ఈ జిల్లా నుంచి తెల్లబండ్ల రవి, గజరాంపల్లి ప్రభాకర్ అనే క ఆర్యకర్తలు ఆత్మబలిదానం చేసుకున్నారని గుర్తు చేశారు. ఆ అమరుల త్యాగాల ఫలితంగానే ఈ రోజు వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసి సీఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని బిక్షాలు మాదిగ విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన జరిగిన ఎంఈఎఫ్ ఉమ్మడి అనంతపురంజిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశ్యానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు డా.కెబి.మధు, ఎఆర్‌పిఎస్ సీనియర్ నేత పికె.గంగరాజు, ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప, గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్‌నాథ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా అవగాహన

**గాండ్లపెంట, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా వనివారం గాండ్లపెంట మండలంలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వ్యప్రాణాలు-సంరక్షణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వై.దామోదర మాట్లాడుతూ.. ప్రపంచంలో మనుష్యులతో సమానంగా ప్రాణం ఉన్న ప్రతి జీవికి జీవించే హక్కు ఉన్నదని, అటువంటి వన్య ప్రాణులను కాపాడే బాధ్యత మనందరి మీద ఉందని, అలాగే జంతువులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ వన్య ప్రాణులను కాపాడవలెనని విద్యార్తుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వి.కుళ్లాయప్ప, యస్.బ్రహ్మయ్య, అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంట పుట్టిస్తున్న టమోటా.. కన్నీరు పెట్టిస్తున్న ఉల్లి..!!

**ఆత్మకూరు అక్టోబర్ 5 ప్రభాతవార్త**

సామాన్య ప్రజలకు కూరగాయల ధరలు షాక్ ఇస్తున్నాయి.టమోట,ఉల్లి ధరలు పెరగడంతో సామాన్య,మధ్యతరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. టమోట,ఉల్లి ప్రతి ఇంట్లో,వంటల్లో నిత్యావసరంగా వాడే క్రమంలో ధరలు ఆకాశమంటూతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు.ఆత్మకూరు మండలంలో టమోటా ధర కిలో 60 నుంచి 70 రూపాయలు,ఉల్లి ధర కిలో 70 రూపాయలు వ్యాపారులు అమ్ముతున్నారు.దీంతో కాయగూరులు కొనలేక ప్రజలు బిక్కుమఖం పెట్టుతున్నారు.దశరా పండుగ రాబోవు సమయంలో ధరలు పెరగడం కొనుగోలు చేయుటకు వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తంపరిచారు.గత కొద్దిరోజుల పాటు ధరలు తగ్గుముఖం పట్టిన టమోటా,ఉల్లి ధరలు మళ్ళీ పెరగడం సామాన్యులకు అశనిపాతంగా మారింది.ఇటీవల కురుస్తూన్న వర్షాల కారణంగా టమోటా పంట చేతికి రాకపోవడం,అలాగే వర్షభావ పరిస్థితులతో దిగుబడి తగ్గడం కూడా ధరల పెరుగుదల కారణమని తెలుస్తుంది.తెలుగు రాష్ట్రాలల్లో ఉల్లి పంట ఉత్పత్తి పడిపోవడంతో ధరలు విపరీతంగా పెరిగినట్లు తెలుస్తుంది.టమోటా,ఉల్లి ధరలు పెరుగుతున్న తీరుపై దృష్టి సారించి సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

